స్థిరాస్తి కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు

చిల్లకూరు: రాష్ట్రంలోని పేదలకు కొంత స్థిరాస్తిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అసైన్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలు సాగు చేసుకుంటున్న భూమిపై హక్కులు కల్పించి, పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో భూ పంపిణీ చేయలేదని గుర్తించిన సీఎం ప్రభుత్వ అటవీ భూములను సాగు చేసుకుంటున్న వారికి హక్కులు కల్పిస్తోందని, తద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి భూ పంపిణీ కార్యక్రమాన్ని ఏడు విడతలుగా చేపట్టి భూములపై హక్కులు కల్పించారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఐదేళ్లలో ఒక్కసెంటు భూమి కూడా పేదలకు పంపిణీ చేసిన పాపానపోలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ, ప్రభుత్వం చర్యలతో కొత్త శకం ప్రారంభం అవుతోందన్నారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, చిల్లకూరు మండలంలో ఇప్పటికే 256 మందికి చెందిన 241.54 ఎకరాలను గుర్తించామని, ఇంకనూ ఎవరైనా సాగు చేసుకుంటున్న వారు ఉన్నట్లయితే తాము సాగు చేస్తున్న సర్వే నంబర్ భూమికి సంబంధించి మాగాణి అయితే ఒక ఎకరా, మెట్ట అయితే 2 ఎకరాలు ఇచ్చేందుకు అవకాశం ఉందని, అర్జీలు ఇవ్వాలని కోరారు. అనంతరం సుమారు 300 వరకు ప్రజల నుంచి అధికారులకు అర్జీలు అందాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ మస్తాన్ శీనయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ఓడూరు యమునమ్మ, ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ, పార్టీ మండల కన్వీనర్ అన్నంరెడ్డి పరంధామరెడ్డి, వైస్ ఎంపీపీ పోలూరు వెంగయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమంలా ‘జగనన్నే మా భవిష్యత్’

–గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



వాకాడు : మాట్లాడుతున్న గూడూరు ఎమ్మెల్యే

చిట్టమూరు/కోట/చిల్లకూరు/వాకాడు/గూడూరు రూరల్: ప్రతి ఇంటికీ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఉద్యమంలా తీసుకెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని చాటి చెప్పాలని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. శనివారం చిట్టమూరులోని శ్రీశక్తి భవన్‌లో, కోట, చిల్లకూరు, వాకాడు మండల పరిషత్ కార్యాలయాలు, గూడూరు పట్టణ మండల సమాఖ్య కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వీఓఏలు, పొదుపు సంఘాల సభ్యులకు సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడారు. తమకు కేటాయించిన కుటుంబాల్లో అర్హులందరికి వలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చేసి మరలా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. గృహ సారథులు, వలంటీర్లు సమన్వయంతో ముందుకుపోవాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన అన్యాయాన్ని, ప్రస్తుత జగనన్న ప్రభుత్వం చేసిన మేలును ప్రత్యేకంగా ప్రజలకు వివరించాలన్నారు. కులమత రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాల ఫలాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. సమావేశంలో చిట్టమూరు జెడ్పీటీసీ సభ్యుడు చిప్పల వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ రేవెడ్డి రాజశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు దేవారెడ్డి సుధాకర్ రెడ్డి, షేక్ రెహ్మాన్, గణేంద్రరెడ్డి, బీజేపీ పాశం సర్పంచ్ ఎర్రబోతు మణి, కోట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మెట్రిన్,గురుస్వామి, ప్రసాద్, వాకాడు జెడ్పీటీసీ రౌతు రామయ్య, నాయకులు పెళ్లూరు కోటిరెడ్డి, కోడివాక జనార్దన్, రాయపు రవీంద్ర, మారంరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, మహీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి

సూళ్లూరుపేట రూరల్: వేసవి సీజన్లలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించాలని ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. సూళ్లూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులతో సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ముందస్తు ప్రణాళికలతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆటవీశాఖ ఆధ్వర్యంలో తీరప్రాంత గ్రామాల్లో తాగునీటి ప్లాంట్లు ఏర్పాటుకు సుముఖంగా ఉన్నారని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ అంజనేయులను కోరారు. ఎంపీడీఓ ప్రమీలా రాణి, పీఆర్ డీఈ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించి జామాయిల్ సాగు!

–ఆక్రమణలు తొలగించాలని గూడూరు ఎమ్మెల్యే ఆదేశం



ఆక్రమణదారులు పెంచుతున్న జామాయిల్ చెట్లు

చిట్టమూరు : మండలంలోని ఎల్లసిరి గ్రామంలో కట్టాల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించాలని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు తహసీల్దార్ శ్రీనివాసులను ఆదేశించారు. ఎల్లసిరి చెరువు లోతట్టు ప్రాంతంలో స్థానికేతరులు సుమారు 10 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి జామాయిల్ చెట్లు నాటారని గ్రామస్తులు శనివారం చిట్టమూరు వచ్చిన ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, సమగ్ర సర్వే చేసి ప్రభుత్వ భూమి అని తేలితే ఆక్రమణలు తొలగించి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలియజేశారు.

పేదల అభ్యున్నతికి సీఎం కృషి



చిల్లకూరు: నాంచారమ్మపేటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి



గూడూరు : సంక్షేమ పథకాలను వివరిస్తున్న నరసయ్య తదితరులు

చిల్లకూరు : రాష్ట్రంలో పేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, ఆ దిశగా సంక్షేమ పథకాలతో వారి అభ్యున్నతికి చేయూతనిస్తున్నారని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు పంచాయతీ నాంచారమ్మపేటలో శనివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మాట్లాడారు. సర్వేలో ప్రత్యులు సమాధానాలు రాబట్టి, వారి ఫోన్ల నుంచి మిస్డ్ కాల్ ఇచ్చి స్టిక్కర్లు అంటించారు.

ఎమ్మెల్సీ దృష్టికి సమస్యలు

గ్రామంలో కొంత మంది తమకు 30 ఏళ్ల క్రితం కట్టించిన ఇళ్లు శిథిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త ఇళ్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్సీని కోరారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ తుపాకుల వెంకట రమణమ్మ, సర్పంచ్ కనగా హరిత, నాయకులు పెళ్లూరు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: స్థానిక 2వ పట్టణంలోని 18వ సచివాలయ పరిధిలో కన్వీనర్ బీమవరపు నరసయ్య ఆధ్వర్యంలో మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నరసయ్య ఆ వార్డు వలంటీర్ సుష్మజ, గృహ సారథి స్వప్నతో కలసి ఇంటింటికీ వెళ్లారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఇళ్ల ముంగిట స్టిక్కర్లను అంటించారు.

నాయుడుపేటటౌన్: నాయుడుపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలసి మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక శనివారం ‘జగనన్నే మా భవిష్యత్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అతికించారు. మున్సిపల్ కౌన్సిలర్ పాలేటి నాగార్జున, సచివాలయ కన్వీనర్ ముత్యాల రెడ్డి తదితరులు 2వ వార్డులో పర్యటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, శామిరెడ్డి రాజారెడ్డి, అర్వన్, రూరల్ జేసీఎస్ కన్వీనర్లు చదలవాడ కుమార్, ఒట్టూరు కిషోర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు వేర్వేరుగా గృహ సారథులతో కలసి ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

ఓజిలి: మండలంలోని ముమ్మయపాళెంలో ‘జగనన్నే మా భవిష్యత్’ కార్యక్రమాన్ని సర్పంచ్ శంకు సుజాత, ఉప సర్పంచ్ మామిడి ధనుంజయులు, తిరుమలపూడిలో వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత సర్పంచ్ ఏకసిరి గోపాలయ్య జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత శంఖు మహేంద్ర, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్ పాద్రి రాములునాయుడు, నరేంద్ర, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి, బాలాయపల్లి మండలాల్లో..

వెంకటగిరి రూరల్ : మండలంలోని పాపమాంబపురం, సోమసానిగుంట పంచాయతీల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయా సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే బాలాయపల్లి మండలంలోని కొట్టగుంట, నిడిగల్లు సచివాలయాల పరిధిలోనూ నిర్వహించారు.

డక్కిలి: డక్కిలి పంచాయతీలో శనివారం వైఎస్సార్ సీపీ నాయకుడు మాదిరెడ్డి మునిరామిరెడ్డి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.

రాపూరు : మండలంలోని గోనుపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సలహామండలి మండల అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సర్పంచ్ నారాయణమ్మ పాల్గొన్నారు.



నాయుడుపేటలో..



నాయుడుపేటటౌన్ :ముమ్మయపాళెంలో..



నాయుడుపేటటౌన్: తిరుమలపూడిలో ..



వెంకటగిరి రూరల్ : నిడిగల్లులో..



రాపూరు : బుక్‌లెట్ ఇస్తున్న రవీంద్రారెడ్డి

చేపల మార్కెట్‌కు రీ టెండర్

నాయుడుపేటటౌన్: చేపల మాంసపు మార్కెట్‌కు మళ్లీ టెండర్ పిలవాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. నాయుడుపేట మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం చైర్‌పర్సన్ కటకం దీపిక అధ్యక్షతన కమిషనర్ ఐ శ్రీనివాసరావు సారథ్యంలో మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అజెండాలోని 11 అంశాలకు సంబంధించి అభివృద్ధి పనులు, దినసరి రుసుము వసూళ్లు వేసిన టెండర్లపై చర్చించారు. ముఖ్యంగా మున్సిపాలిటీకి సంబంధించి చేపల మార్కెట్ రోజువారి రుసుము వసూలు విషయమై టెండర్‌ను గతంలో నిలిపివేశారని, తిరిగి టెండర్ వేసేందుకు కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ రఫీ, జలదంకి వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు దారా రవి, పాపారి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున, కావేరి పాశం ఆశోక్ కుమార్, కో–ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, మహిళ కౌన్సిలర్లు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ ఎంకే ఖాజామొహిద్దీన్, మున్సిపల్ ఏఈ జనార్దనరెడ్డి, టీపీఓ నాగవల్లి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రవి, సాయి, బిల్ కలెక్టర్లు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

వెంకటగిరి: పట్టణంలోని 14వ వార్డు నరసింహాపురిలో దళితవాడకు చెందిన సి.వెంకటమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఆ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య మృతురాలి అంత్యక్రియలకు రూ.5వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

విద్యార్థి అదృశ్యం



అమరనాథ్(ఫైల్)

నాయుడుపేటటౌన్: విద్యార్థి అదృశ్యమైన సంఘటన మండలంలో శనివారం వెలుగుచూసింది. పోలీసుల కథనం..శ్రీనివాసపురం జగనన్న కాలనీకి చెందిన కోటయ్యకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు అమరనాథ్(16) గూడూరు ప్రైవేట్ కళాశాలలో డిప్లొమా చేస్తున్నాడు. శుక్రవారం ఇంటికి సరుకులు తీసుకురు రమ్మని చెప్పి పంపగా అతను నగదు పోగొట్టుకున్నాడు. దీంతో తల్లి కుమారుడిని మందలించడంతో ఇంటి వద్ద ఉన్న స్కూటీని తీసుకెళ్లాడు. శనివారం సాయంత్రమైనా ఇంటికి రాలేదు. స్కూటీ మాత్రం పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో గుర్తించారు. అమరనాథ్ జాడ తెలియకపోవడంతో శనివారం రాత్రి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు కలెక్టర్, ఎస్పీతో నేదురుమల్లి భేటీ



నెల్లూరు కలెక్టర్ హరినారాయణ్, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నేదురుమల్లి

వెంకటగిరి : పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరినారాయణ్, ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డిని శనివారం వారి కార్యాలయాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలపై వారితో కొంతసేపు చర్చించారు.

సంతృప్తికరంగా సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు బుక్‌లెట్ ఇస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

కలువాయి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని బద్దెవోలులో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీనే విజయం సాధిస్తుందని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్. లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యులు దూదల ఆదెమ్మ, సర్పంచ్‌లు మంగాల పెంచలయ్య, దాసరి వెంకటయ్య, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, నాయకులు రాపూరు దశరథరామిరెడ్డి, వెవెంకటరెడ్డి, ధనుంజయ పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

సైదాపురం : మండలంలోని కృష్ణారెడ్డిపల్లె వైకుంఠపురంలో శ్రీమహావిష్ణు ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్లకు కనులపండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. ముందుగా శ్రీవారికి ప్రత్యేక పూజలు చేసి, గజవాహనంపై ఊరేగించారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.

హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి



హోంగార్డులతో మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రమోహన్

గూడూరు రూరల్ : హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హోం డీఎస్పీ ఎస్.చంద్రమోహన్ హామీ ఇచ్చారు. గూడూరు సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న హోంగార్డులకు శనివారం సాయంత్రం గూడూరులోని రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం వద్ద సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించారు. విధుల్లో అలసత్వం వహించకుండా మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. సమావేశంలో గూడూరు హోంగార్డుల ఆర్ఐ వై.పోల్‌రాజు, హోంగార్డ్ ఇన్‌చార్జి అధికారులు ప్రసాద్, రఫీ, హోంగార్డ్ పీఎల్‌సీలు శ్యాం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కారులో పొట్టేళ్ల అపహరణకు యత్నం

వెంకటగిరిరూరల్ (బాలాయపల్లి): వ్యవసాయ పొలాల్లో మేత మేస్తున్న రెండు పొట్టేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు కారులో అపహరించుకెళ్లే యత్నం చేయగా స్థానికులు వెంబడించడంతో కారును వదిలి నిందితులు పరారైన ఘటన బాలాయపల్లి మండలం మన్నూరుపోలూరు వద్ద శనివారం చోటుచేసుకుంది. బాధితుల కథనం.. డక్కిలి మండలం, దగ్గవోలు దళితవాడకు చెందిన దందవోలు రమణయ్య గొర్రెలు, పొట్టేళ్లను ఆ గ్రామ సమీపంలో మేపుతున్నారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఏపీ 39 ఎస్ 7899 నంబరుగల కారులో సుమారు రూ.40 వేల విలువ చేసే రెండు పొట్టేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎక్కించుకుని బాలాయపల్లి వైపు వెళ్లారు. గమనించిన బాధితుడు , బంధువులు కారును వెంబడించగా బాలాయపల్లి మండలం మన్నూరు రోడ్డు వద్ద కారుతో సహా పొట్టేళ్లు వదిలి నిందితులు పరారయ్యారు. కారు నంబర్ ఆధారంగా పోలీసులు దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు.

మట్టి నమూనాల సేకరణపై శిక్షణ



వాకాడు : మట్టి నమూనాల సేకరణ

వాకాడు/చిల్లకూరు/డక్కిలి: మండలంలోని వాకాడు–1 సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో, చిల్లకూరు మండలం అన్నంబాక గ్రామంలో, డక్కిలి రైతు భరోసా కేంద్రంలో శనివారం వ్యవసాయ, ఉద్యానశాఖ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు ధనుంజయరెడ్డి, నాయుడుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఉమ, గూడూరు వ్యవసాయాధికారిణి గూడూరు భవాని, వెంకటగిరి వ్యవసాయశాఖ ఏడీఏ నాగార్జున సాగర్ శిక్షణ ఇచ్చారు. భూమిలో మట్టి నమూనాల సేకరణ, మట్టిని ల్యాబ్‌కు పంపడం, ఫలితాలను రైతులకు తెలియజేయడం, ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం.. ఇత్యాది అంశాలపై అవగాహన కల్పించారు. వాకాడు ఏఓ దీప, డక్కిలి ఎంపీపీ గోను రాజశేఖర్, ఎంపీడీఓ కోటేశ్వరరావు, డక్కిలి విజయభారతి, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేయాలి



కార్మిక సంఘాల సమాఖ్య నిర్వహిస్తున్న ర్యాలీ

గూడూరు: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని డాక్టర్ సీఆర్‌రెడ్డి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవన్‌లో శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య డివిజన్ సమావేశం నిర్వహించారు. తొలుత పట్టణంలో కార్మిక సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణతో ప్రభుత్వ రంగ సంస్థల్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొరావధ్యక్షుడు టీపీ పోలయ్య, జిల్లా కార్యదర్శి రమేష్, సాగర్, నవకోటి, వీరాస్వామి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కోట ఫైర్‌స్టేషన్ సిబ్బంది



వెంకటగిరిలో..

కోట: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కోట ఫైర్‌స్టేషన్ సిబ్బంది శనివారం కోట బజారువీధి, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనుకోని విధంగా గ్యాస్, అగ్ని, విద్యుత్ ప్రమాదాలు ఎదురైనప్పుడు ఆందోళన చెందకుండా ఎలా తప్పించుకోవాలో ప్రదర్శనపూర్వకంగా తెలియజేశారు. ఎస్ఎఫ్ఓ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రాపూరు : ఆర్టీసీ గ్యారేజిలో శనివారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. అగ్నిమాపక అధికారి కుప్పయ్య మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక రైల్వేస్టేషన్, సినిమాహాళ్లు, ఏపీఈ కాలనీ, బిగ్‌బజార్ మాల్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అగ్నిమాపక కేంద్రం అధికారి నారాయణ కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. 20వ తేదీ వరకూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఐ నరసింహారావుకు సత్కారం

నాయుడుపేటటౌన్: నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన కే.నరసింహారావును శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య, నాయకులు బ్రహ్మ మల్లికార్జున రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, పేర్నాటి రాహుల్, నల్లారి ప్రకాశం, ఆర్యాట్ శాంతకుమార్ తదితరులు సీఐకు శాలువ కప్పి సత్కరించారు.

ఆర్‌బీకేలతో ఉత్తమ సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న ఢిల్లీబాబు

వెంకటగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయరంగానికి ఉత్తమ సేవలు అందుతున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు తెలిపారు. శనివారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో నిర్వహించిన మండలస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఏఓ సుజాత మాట్లాడారు. ఏపీటీ కృష్ణారెడ్డి, ఏఈఓ రామ్మోహన్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

‘విద్యాకానుక’ భద్రతపై సమీక్ష

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి) : జగనన్న విద్యాకానుక కిట్లను పకడ్బందీగా భద్రపరచాలని మండల విద్యాటీమ్ అధికారి వినయ్ కుమార్ ఆదేశించారు. శనివారం ఎంఆర్సీ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. త్వరలోనే అన్ని పాఠశాలలకు విద్యాకానుక కిట్లు రానున్నాయని, వాటిని జాగ్రత్తగా భద్రపరిచి విద్యార్థులకు పంపిణీ చేయాలని సూచించారు. ఏఎంఓ కుమార్, కో–ఆర్డినేటర్ ఏవీ శేషయ్య పాల్గొన్నారు.

‘కలవకొండ’లో అన్నదానం



చిల్లకూరు: మండలంలోని కలవకొండలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ కందలి ఆనంద్‌తో ఈఓ వసీన్‌కుమార్ ప్రారంభించారు. ఈఓ మాట్లాడుతూ, ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారాని కోరిక అన్నదానం చేయాలని కమిటీ నిర్ణయించిందని, తొలి రోజు ఏఎంసీ మాజీ చైర్మన్ యరపల్లి జనార్దనరెడ్డి, కాలువమ్మ సౌజన్యంతో అన్నదానం చేసినట్టు చెప్పారు. కమిటీ సభ్యులు నల్లయ్య, వెంకటేశ్వర్లు, యరటపల్లి హృదయరెడ్డి , గూడూరు, చిల్లకూరుకు చెందిన ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఆధార్ సేవలు

పెళ్లకూరు: పెళ్లకూరు సచివాలయంలో శనివారం ప్రత్యేక ఆధార్ క్యాంపును ఎంపీడీవో సురేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధార్‌కు మొబైల్, మెయిల్ ఐడీ లింక్ చేయడం, బయోమెట్రిక్, పేరు, అడ్రస్, పుట్టిన తేదీ తదితర సవరణలు చేసుకోవచ్చన్నారు. కొత్తగా ఆధార్ నమోదుతోపాటు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

లీజుకు ఆర్టీసీ స్థలాలు : డీఎం

గూడూరు: గూడూరు ఆర్టీసీ బస్టాండ్‌తోపాటు బస్టాండ్‌ను ఆనుకుని ఉన్న స్థలాన్ని లీజుకు ఇవ్వనున్నట్లు ఆర్టీసీ డీఎం వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు.బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని 4 బిట్లుగా చేసి లీజుకు ఇస్తామని, ఆసక్తి కలిగిన వారు పూర్తి సమాచారం కోసం తమ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు. ఇదే విషయమై 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతి ఆర్ఎం కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నాయుడుపేటటౌన్: మేనకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆ శాఖ డీఈ ఆర్ శేఖర్ శనివారం తెలిపారు. మేనకూరు సెజ్, కోనేటి రాజపాళెం, చిగురుపాడు, తిమ్మాజీకండ్రిగ, వద్దిగుంట కండ్రిగ, బీమవరం, చలివేంద్రం, తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

వృద్ధాశ్రమానికి ఎల్ఈడీ టీవీ వితరణ

నాయుడుపేటటౌన్: స్థానిక మేరీ వృద్ధాశ్రమానికి శనివారం పట్టణంలోని శ్రీమ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎల్ఈడీ టీవీని వితరణ చేశారు. కళాశాల డిగ్రీ చివరి ఏడాది చదివే విద్యార్థులందరూ కలసి టీవీని ఇచ్చారని ప్రిన్సిపల్ రంజిత్ రెడ్డి తెలిపారు.

చదువుల తల్లికి పూజ

డక్కిలి: కందలపాడిపల్లె ఎస్టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం చదువులతల్లి సరస్వతీ దేవికి విద్యార్థులు, టీచర్లు పూజ చేశారు. టీచర్ల నుంచి చిన్నారులు దీవెనలు అందుకున్నారు.హెచ్ఎం ఉప్పలూరు సరోజమ్మ, ఉపాధ్యాయులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.